www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 297 | శుక్రవారం | 25 ఏప్రిల్, 2025

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681



## రాష్ట్రపతి ముర్ముతో అమిత్ షా భేటీ

కశ్మీర్ దాడి ఘటన పరిణామాలపై చర్చ

రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

.. వివరాలు 2లో

## నరమేధం సృష్టించిన వారిని

# వదలబోం

### ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం



వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం

కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం

వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

బీహార్ పర్యటనలో

ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు.

**పట్నా, ఏప్రిల్24 :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం

మిగతా 2 లో

## ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

పహల్గామ్ దాడి హేయమైన చర్య

అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన

భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు

విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం

02



.. వివరాలు 2లో

## ముగిసిన వాన్స్ భారత పర్యటన

జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం




## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

కశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు

25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు

.. వివరాలు 3లో



.. వివరాలు 2లో

## భారత్‌తో మేమూ కటీఫ్

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం

సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది

ప్రకటించిన ఇస్లామాబాద్

## పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

.. వివరాలు 3లో

గ్రామ స్వరాజ్యం కోసం

గాంధీ కలలను నిజం చేసాం

ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్

ఎక్స్‌లో పోస్ట్ చేసిన బీఆర్ఎస్

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.





## పోలీస్ శాఖకు సీఎం రేవంత్ అభినందనలు

*ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.*

**- హైదరాబాద్,ఏప్రిల్24**

## ములుగు కర్రెగుట్టలో ఎన్‌కౌంటర్

ఐదుగురు మావోయిస్టుల మృతి



**ప్రజానావ,ములుగు:** ములుగు జిల్లాలోని తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది

మిగతా 2 లో



## నేటినుంచి భారత్ సమ్మిట్

ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి

.. వివరాలు 3లో



## కేసీఆర్ సభ అంటే జనం వస్తారు

వరంగల్ వజ్రోత్సవ సభలపై దానం సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 3లో

## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం



.. వివరాలు 3లో

03

రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు

# నరమేధం సృష్టించిన వారిని వదలబోం

మొదటి పేజీ తరువాయి

మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ– పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు– దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు– ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది.





ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్య వాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతు కాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరు లో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూక శ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధా నికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చి నవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకు లు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# ముగిసిన వాన్స్ భారత పర్యటన



## జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 :** అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు– అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను

ఉద్దేశించి అమెరికా– భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంనతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

# భారత్‌తో మేమూ కటీఫ్

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం

## సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది.. ప్రకటించిన ఇస్లామాబాద్

**ఇస్లామాబాద్,ఏప్రిల్ 24 :** భారత్‌తో పూర్తిగా తెగదెంపులు చేసుకుంటున్నట్టు పాకిస్తాన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీ ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్తాన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఇండియాకు స్పష్టంగా చెప్పినా తమ దేశంపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిపింది. తాము కూడా అంతే ధీటు–గా సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నట్టు– ప్రకటించింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉందని తెలిపింది. తక్షణం సైన్యానికి సెలవులు రద్దు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. వాఘాబార్డర్ మూసి వేస్తున్నట్టు తెలిపారు. వాణిజ్యపరమైన ఎగుమతులు, దిగుమతులు ఈ రెండు దేశాల మధ్య ఇకపై ఉండబోవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ లో ఉంటు–న్న భారతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని సూచించింది. యాత్రికులు, టూరిస్ట్ వీసాలపై వచ్చిన వారు వెంటనే వెళ్లి పోవాలని తెలిపింది. సింధూ నదిలో నీటి వాటాపై తాము ఐక్యరాజ్య సమితిలో సవాలు చేస్తామని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పక్షాన ఐదుగురు సభ్యులతో కమిటీ– వేయనున్నట్టు– తెలిపింది. అంతర్జాతీయ కోర్టులో ఎదుర్కోవాలని నిర్ణయించింది. బీఎల్‌ఏ ఉగ్రవాద సంస్థ కీలక నాయకులు భారత్ లోనే ఉన్నారని, కానీ ఎక్కడ ఉగ్రదాడి జరిగినా పాకిస్తాన్ ను నిందించడం ఫ్యాషన్ అయి–ంపోయిందని ఫైర్ అయ్యింది. బీఎల్‌ఏ ఉగ్రవాదులు తమ వారిపై దాడి చేశారని తెలిపింది. ఉగ్రవాదులు భారత్ భూభాగంలో ఉండటం వల్ల తాము ఏమీ చేయలేకపోతున్నామని కమిటీ– తెలిపింది.

# ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

## కశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు

## 25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 :** పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు– చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుం డటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

## పహల్గామ్ దాడి హేయమైన చర్య

## అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన

## భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు

## విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 :** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు– మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై–నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు–వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

# రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్ భేటీ

## కశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ

## రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

**న్యూఢిల్లీ,ఏప్రిల్24 :** కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు



ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# ములుగు కర్రగుట్టలో ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శుక్రవారం
25 ఏప్రిల్ 2025




# ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

### రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు

**ప్రజానావ, సిద్దిపేట:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉగ్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# నేటినుంచి భారత్ సమ్మిట్

### ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**ప్రజానావ, హైదరాబాద్:** భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

# కేసీఆర్ సభ అంటే జనం వస్తారు

### వరంగల్ వజ్రోత్సవ సభలపై దానం



**ప్రజానావ, ఖైరతాబాద్:** బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ మహాసభపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ మహాసభ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఏమి మాట్లాడతారన్న విషయం పై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇకపోతే, కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. ఈ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన రీటీ-÷-వట్ పట్ల దానం నాగేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె రీటీ-÷-వట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని, ఆమె అక్కడి వాస్తవ పరిస్థితినే ప్రజలతో పంచుకున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశించి ఆమె ఏమి అనలేదని, ఆమెపై విమర్శలు అనవసరమని ఆయన స్పష్టం చేస్తూ సంఘీభావం తెలిపారు.



# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

### గ్రామ స్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

### ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ప్రజానావ, హైదరాబాద్:** తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్పు.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు.

చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి

పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.



# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

### భూభారతితో పారదర్శక విధానం

### దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

### అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

**ప్రజానావ, సిద్దిపేట:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.

భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి లాంటిదే

### లాడెన్‌కు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్‌కు తేడాలి

### కాశ్మీర్ పహల్గాం దాడిని పోల్చిన పెంటగాన్ మాజీ అధికారి

**వాషింగ్టన్,ఏప్రిల్ 24:** పహల్గామ్ ఉగ్ర దాడిని అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మారణహోమంతో అమెరికా పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ పోల్చారు. ఆనాడు ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకుందని.. అలాగే పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. ఐఎస్ఐతో సహా దాని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయాలని సూచించారు. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ రెచ్చగొట్టడం వల్లే పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిందని తెలిపారు. దివంగత ఒసామా బిన్ లాడెన్‌కు అసిమ్ మునీర్‌కు పెద్ద తేడా లేదన్నారు. లాడెన్ గృహలో దాక్కుంటే.. అసిమ్ రాజగృహంలో ఉంటున్నాడని చెప్పారు. ఇద్దరికీ పెద్ద తేడా లేదని పేర్కొన్నారు. అక్టోబర్ 7న యూదులకు వ్యతిరేకంగా దాడి చేశారని.. ఇప్పుడు పహల్గామ్‌లో హిందువులకు వ్యతిరేకంగా దాడి చేశారని రూబిన్ గుర్తుచేశారు. అప్పటికీ.. ఇప్పటికీ పెద్ద తేడా లేదని.. ఇజ్రాయెల్‌పై జరిగినట్లుగానే.. భారత్‌పై జరిగిందని పేర్కొన్నారు. హమాస్‌పై ఐడీఎఫ్ దళాలు ఎలా దాడి శాయో.. ఇప్పుడే అదే మాదిరిగా భారత్ కూడా చేయాల్సిందేనన్నారు. ఐఎస్ఐను పూర్తిగా భారత్ నాశనం చేయాలని కోరారు. హహల్గామ్‌లో మంగళవారం జరిగిన మారణహోమంలో మొత్తం 28 మంది చనిపోగా.. 60 మందికి పైగా గాయపడ్డారు. మృతదేహాలను అధికారులు స్వస్థలాలకు తరలించారు. ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో రావడంతో పర్యాటకులు గుర్తించలేకపోయారు. దీంతోనే భారీ నష్టం జరిగిపోయింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి ఘటన ను భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగింది. మళ్లీ ఇప్పుడు అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారు. ఈ దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని, స్థానికులే ఈ ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోంది. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా.. ఆ దేశ వక్ర బుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసు. పహల్గాం దాడికి మనం చేయాల్సింది ఒక్కటే..! పాక్ ను ఉగ్రవాద ప్రేరేపిత దేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని మైఖేల్ రూబిన్ అన్నారు. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం తర్వాతే ఈ దాడి జరగడంతో వేళ్లన్నీ ఆయనవైపే చూపిస్తున్నాయి. అసీం మునీర్‌కు.. భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి.

# చంచల్‌గూడా జైలుకు అఘోరీ శ్రీనివాస్

**ప్రజానావ, హైదరాబాద్:** అఘోరీ శ్రీనివాస్‌ను మహిళా జైలుకు తరలించారు. ఉమెన్ ట్రాన్స్ జెండర్ కావడంతో చంచల్ గూడ మహిళా జైలుకు పోలీసులు తరలించారు. యూపీలో అరెస్ట్ చేసిన అఘోరని బుదశారం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అఘోరీ ప్రస్తుతం చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. మరో వైపు వర్షిణిని భరోసా సెంటర్‌కు తరలించినట్లు సమాచారం. రిమాండ్ నేపథ్యంలో అఘోరి శ్రీనివాస్‌ను ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆయనను ట్రాన్స్ జెండర్ ఫీమేల్‌గా గుర్తించారు. దాంతో కంది సబ్ జైలు అధికారులు జైలులోకి ప్రవేశానికి నిరాకరించారు. దానితో పోలీసులు శ్రీనివాస్‌ను మరోసారి వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక ఆధారంగా ఆయనను ఏ జైలుకు తరలించాలన్న దానిపై అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చంచల్ గూడ మహిళా జైలుకు తరలించారు.



# పాక్ గగనతలం మూసివేత

## ప్రత్యామ్నాయ మార్గాల్లో విమాన ప్రయాణాలు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 :** భారత్‌- పాక్ మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతల నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రత్యామ్నాయ మార్గంలో విమానాలు నడపనున్నట్లు వెల్లడించింది. దీంతో ఆ మేర ప్రయాణ సమయం పెరగనుంది. భారత్‌కు చెందిన విమానాలకు పాకిస్థాన్ తన గగనతలం నుంచి ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఉత్తర అమెరికా, యూకే, యూరప్, పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే,వెళ్లే విమానాలు ప్రత్యామ్నాయ సుదూరపు మార్గంలో ప్రయాణిస్తాయి. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం. గగనతలం మూసివేత మా చేతిలో లేని వ్యవహారం. ఏదేమైనా ఎయిరిండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రత మాకు ముఖ్యం'అని ఎయిరిండియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్ మూసివేతతో తాము నడిపే కొన్ని అంతర్జాతీయ విమానాలపై ప్రభావం పడుతోందని ఇండిగో సంస్థ పేర్కొంది. వీలైనంత తొందరగా గమ్యస్థానాలకు చేర్చడంలో తమ సిబ్బంది ప్రయత్నిస్తారని తెలిపింది. ఒకవేళ మీరు ప్రయాణించబోయే విమానంపైనా దీని ప్రభావం ఉంటే స్టేటస్ చెక్ చేసి తమ వెబ్‌సైట్ ద్వారా రీ బుకింగ్ లేదా రిఫండ్‌ను పొందొచ్చని ప్రయాణికులకు సూచిస్తూ 'ఎక్స్' వేదికగా ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

## సంపాదకీయం




# ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి!

పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా.. సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేథానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మోహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ ఏ తోయిబా, జైష్ -ఏ - మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు.. దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ.. పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసివేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ పట్టాలి.

# హైదరాబాద్‌లో విదేశీయుల తిష్ట

### వీసా గడువు ముగిసినా ఇక్కడే మకాం

### మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్



**ప్రజానావ, ఖైరతాబాద్:** హైదరాబాద్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌-ఎస్ ప్రభాకర్ సూచించారు. వీసా గడువు తీరిన చాలా మంది బంగ్లా, పాక్ దేశస్థులు హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. వీరందరిని వెంటనే వెనక్కి పంపి వేయాలని డిమాండ్ చేశారు. వీరి ఏరివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ ఉన్నారని గతంలో చాలా సందర్భాల్లో రుజువైందని.. స్లీపర్ సెల్స్ కు హైదరాబాద్ ఎంపీ మద్దతు ఉందని ఆరోపించారు. దీంతో పాటు- బీఆర్ఎస్ ఉత్సవాలపై కూడా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడారు. 'బీఆర్ఎస్ ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుతున్నారు?యువరాజుకి పట్టం కట్టేందుకు ఉత్సవాలు చేస్తున్నారా? బీర్ఆర్ఎస్ రూలింగ్ లోనే కాదు... ప్రతిపక్షంలో కూడా ఫెయిలైన పార్టీ. బీఆర్ఎస్ కు సేనాధిపతి తిరుగుబాటు- తప్పదు. మిషన్ కోసం ఏర్పాటు- చేసిన పార్టీ కమిషన్‌లు తీసుకుంది. నాలుగు కోట్ల మంది కొరకు పార్టీ అని ఒక్క కుటు-ంబానికే పరిమితం చేశారు. బీఆర్ఎస్‌కు ఉత్సవాలు జరుపుకునే అర్హత లేదని మండిపడ్డారు.

# హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాడ్స్

### పిల్ దాఖలు..వచ్చే వారానికి వాయిదా




**ప్రజానావ, హైదరాబాద్:** మెట్రో రైలు లో బెట్టింగ్ ప్రమోషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్ దాఖలైంది. అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమి-టె-డ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందులో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. హెచ్ఎంఆర్ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లీగల్ బెట్టింగ్ అప్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్ల ముడుపులు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.. తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.. పిటిషన్‌పై విచారించి హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీ-సులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## నాగారం భూదాన్ భూములపై పిటిషన్

**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూమ-ుల్లో అక్రమాలు జరిగాయని మహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్ బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని కోరారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి.. వివాదాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటికొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు- ప్రతివాదులకు నోటీ-సులు జారీ చేశారు. విచారణను జూన్ 26కు వాయిదా వేశారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు- పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

# పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### సుబేదారి పిఎస్ కేసులో అరెస్ట్ చేయొద్దని ఆదేశం



**ప్రజానావ,హైదరాబాద్:** పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.. సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షయల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్.. 2023 అక్టోబర్25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు- వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది.. బెదిరించడంతో రూ. 25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ స్పష్టం చేశారు. ఇప్పుడు రూ. 50లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు- పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. కౌశిక్ రెడ్డిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశిస్తూ 28వ తేదీకి విచారణ వాయిదా వేసింది.

# ఎన్డీఏ కూటమిలో చేరేందుకు కేటీఆర్ తహతహ

### అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు



**ప్రజానావ, హైదరాబాద్:** ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు-ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ-ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ-ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ-ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు-న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ-ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

**ప్రజానావ, ఖైరతాబాద్:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు. తనిఖీల్లో భారీ మొత్తంలో హవాలా డబ్బుని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి



**సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజానావ, సిరిసిల్ల:** యాసంగి పంట కొనుగోలులో వేగం పెంచాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ ఆయన ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 246 కొనుగోలు కేంద్రాలకు 244 కేంద్రాల ప్రారంభించి 224 కొనుగోలు కేంద్రాల నుంచి 28వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు సిరిసిల్లలోని అపెరల్ పార్క్, ఇతరచోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామ-ర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్‌మెంట్ చేయాలన్నారు.

### రైతులు ఆందోళన చెందవద్దు..

జిల్లాలో రానున్న 10 రోజుల్లో వర్షాలు లేవని వాతావరణ శాఖ వెల్లడించినందున రైతులు ఆందోళన చెందవద్దని, అన్ని సెంటర్లలో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామగ్రి అందుబాటులో పెట్టుకొవాలని సూచించారు. కోనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మిల్లు అలాట్‌మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలోని అపెరల్ పార్క్‌లో ఇంటర్మీడియట్ గోదాం వద్ద ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని సూచించారు. జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలన్నారు. జిల్లాలో 500 లారీలు అందుబాటులో ఉన్నందున ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను పెట్టాలని, ధాన్యం రవాణా ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, పౌర సరఫరాల శాఖ డీఎం రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం


**• కలెక్టర్ సందీప్ కుమార్ ఝా • గంభీరావుపేటలో భూ భారతి అవగాహన**

**ప్రజానావ, గంభీరావుపేట:** పెండింగ్ సాదాబైనామా దరఖాస్తులు భూభారతితో పరిష్కారం అవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేటలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హెచ్ఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.100 అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తుచేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్లవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని సూచించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్ల వేతనాలను వెంటనే చెల్లించాలి

**డీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ**

**ప్రజానావ, సిరిసిల్ల:** స్కావెంజర్ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ గురువారం కలెక్టర్‌ను కోరింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించుకోవడం జరిగిందని, వారంతా బడుగు, బలహీన, పేద వర్గాల వారేనన్నారు. వారికి పది నెలల వేతనం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అయితే కొన్ని జిల్లాల్లో ఇప్పటివరకు పూర్తిగా, మరికొన్ని జిల్లాల్లో పాక్షికంగా 6,7 నెలల వేతన చెల్లింపు మాత్రమే చేశారన్నారు. కానీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేవలం 45 రోజుల వేతనం మాత్రమే చెల్లించడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయమై డీటీఎఫ్ గతంలోనే కలెక్టర్‌కు గుర్తుచేసిందన్నారు. కానీ ఏ విధమైన ఫలితం లేకపోవడంతో మళ్లీ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి రాంరెడ్డిని కలిసి స్కావెంజర్ల మిగతా వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరినట్లు డీటీఎఫ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి అవురం సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తడక సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# 28లోపు రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలి

**భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్**

**ప్రజానావ, సిరిసిల్ల:** ఈ నెల 28 నాటికి రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల వివరాలు అందించాలని భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ కార్యదర్శి లౌకుష్ యాదవ్ రిజిస్టర్ గుర్తింపు లేని పార్టీల నివేదికపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లౌకుష్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపు పొందని రాజకీయ పార్టీ వివరాలను జిల్లా ఎన్నికల అధికారులు సేకరించి ఏప్రిల్ 28 నాటికి భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని సూచించారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలను మినహాయించి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో జిల్లా ఎన్నికల అధికారులకు ఏప్రిల్ 22 న రిజిస్టర్ చేసుకుని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వివరాల సేకరణ గురించి మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకుని గుర్తింపులేని రాజకీయ పార్టీల అధ్యక్షులకు సమాచారం అందించి ఎన్నికల కమిషన్ నిర్ణీత నమూనా ప్రకారం పార్టీ సంబంధిత వివరాల రిపోర్టు సంతకంతో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మన వద్ద ఉన్న వివరాల ప్రకారం గుర్తింపు లేని రాజకీయ పార్టీల అడ్రస్ లో సంబంధిత పార్టీ లేని పక్షంలో ఆ వివరాలను కూడా అందించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**అపెరల్ పార్క్‌లో షెడ్లు, కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

**ప్రజానావ, సిరిసిల్ల/ గంభీరావుపేట:** రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో షెడ్లను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా షెడ్లలో ధాన్యం నిల్వ చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. హమాలీలకు త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అపెరల్ పార్క్ లో ఆరు షెడ్లు.. 12 కంపార్ట్మెంట్లు సిద్ధంగా ఉంచామని పౌర సరఫరాల శాఖ డీఎం రజిత తెలిపారు.

### కొనుగోలు కేంద్రాల తనిఖీ

గంభీరావుపేట మండలం ముస్తాఫా నగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలన్నారు.



# సమస్యలుంటే చెప్పండి

**అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉంది**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితే**

**ప్రజానావ, సిరిసిల్ల:** శాంతి భద్రతల పరిరక్షణకు ఎప్పుడూ ముందుండే పోలీస్ సిబ్బంది, అధికారులకు మానసిక స్థితి ఎంతో కీలకమని, వారి మానసిక ఆరోగ్యం కాపాడడం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో మానసిక నిపుణులు డా.అశోక్ కుమార్ బృందంతో మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో పోలీసు అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడులపై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలి ఎలా పరిష్కరించుకోవలెనే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపు, కుటుంబ వ్యక్తిగత జీవితానికి సమతుల్యత, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమనికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని, సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సూచించారు. వ్యక్తిగత సమస్యలకు గురై ఒంటరిగా ఉన్నామనే భావన నుంచి బయటకు రావాలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రాణాలను, కుటుంబ సభ్యులను ప్రమాదంలో పెట్టవద్దని అధికారులు, సిబ్బంది విరామ సమయంలో కుటుంబాలతో గడపాలని సూచించారు. మహిళా సిబ్బందికి సంక్షేమం కోసం అన్నిరకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని, సిబ్బందికి అన్నిరకాల అండగా ఉంటామని ఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్, సభ్యులు రామకృష్ణ, సైకాలజిస్టులు శైలజ, రామోజీరావు, బోడా అరుణ, సీఐ మొగిలి, మధుకర్, ఆర్ఐలు రమేశ్, మధూకర్, యాదగిరి, ఎస్ఐలు రమాకాంత్, రామ్మోహన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు శ్రవణ్, సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'చలో వరంగల్' విజయవంతం చేయాలి

**సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్**



**ప్రజానావ, సికింద్రాబాద్:** బీఆర్ఎస్ నాయకత్వం నిర్వహించే చలో వరంగల్ కార్యక్రమానికి చారిత్రక ప్రాముఖ్యత ఉందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫలమండీలో ఆయన గురువారం ఇంటింటికీ తిరిగి చలో వరంగల్ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫలమండీ, బౌద్ధ నగర్ మున్సిపల్ డివిజన్లలోని అన్ని బస్తీలు, కాలనీల నుంచి భారీగా తరలివేళ్లేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ ఘటనను ఖండిస్తున్నాం: ఎస్టీయూ


**ప్రజానావ, సిరిసిల్ల:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి చెందిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్టీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరన్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

6 శుక్రవారం
25 ఏప్రిల్ 2025

# ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రాష్ట్ర ర్యాంకులు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులకు అభినందన



**ప్రజానావ, వేములవాడ:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో వేములవాడలోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు హేమంత్, ఆదిల్ షరీఫ్‌తో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన మరో16 మంది విద్యార్థులను గురువారం ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి, రెండో ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, ఐటీఐలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో తమపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.



## జాతీయ పంచాయతీ రాజ్ దివాస్

**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మండలంలోని కొత్తపల్లి జీపీలో జాతీయ పంచాయతీరాజ్ దివాస్‌ను సందర్భంగా గురువారం ప్రత్యేక గ్రామసభను ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. 1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చింది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ప్రభుత్వ పథకాలను గ్రామలోకి అందుబాటులోకి తేవడం కోసం పంచాయతీరాజ్ శాఖ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెరుగు లక్ష్మణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### అర్లి(కే) గ్రామంలో ..

**ప్రజానావ, నర్సాపూర్(జీ):** నర్సాపూర్(జీ) మండలం అర్లి(కే) గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ-సభలో గ్రామస్తుల సమస్యలను ఎంపీవో తిరుపతిరెడ్డి తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దశగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, అశోక్, మాజీ ఎంపిటిసి భోజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు అనుమానస్పద మృతి



**ప్రజానావ, గంభీరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో బుధవారం రెండు అనుమానాస్పద మరణాలు చోటుచేసుకున్నాయి. ఒకే గ్రామానికి చెందిన ఓ మహిళ, ఓ పురుషుడు ఒకే రోజు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వారి ఇద్దరి మృతదేహాలు ఒకే ఇంట్లో పడి ఉండటం పలు అనుమానాలు రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఉల్లి శ్రీకాంత్(35) తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, వారి ఇంటికి కొద్ది దూరంలో ఉన్న చెరుకూరి రేఖ(29) కూడా అదే ఇంట్లో మృతి చెందింది. శ్రీకాంత్ భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా, రేఖ భర్త బ్రతుకు తెరువు కోసం గల్ఫ్ లో ఉన్నాడు. రేఖకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీకాంత్ కు మాత్రం పిల్లలు ఇంకా కాలేరు. సంఘటన తెలిసిన వెంటనే ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎస్సై ప్రేమానందం సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టు మార్టం కోసం జిల్లాలోని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# పహల్గాం మృతులకు ఘన నివాళి

**ప్రజానావ, ఖైరతాబాద్:** కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి గురువారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో నివాళులుర్పించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరాయుధులైన అమాయక ప్రజల ప్రాణాలు తీయడమన్నది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఈ దాడికి పాల్పడిన ముష్కరులను ఎట్టి పరిస్థితులలో వదలకూడదని, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత్ శాంతియుతంగా ఉన్న సెక్యూలర్ దేశమని, తమ సహనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దని, దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా అదే ఘటనలో మృతి చెందిన హైదరాబాద్ ఇంటలిజెన్స్ బ్యూరో ఉద్యోగి మనీష్ రంజన్‌కు సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్‌తో పాటు సహాధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్ మాట్లాడుతూ పహల్గాం సంఘటనను జిల్లా సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు గీతారాణి, ఖాలెద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్ వివిధ యూనిట్ల నుంచి శ్రీదేవి, సాహితీ, రాజు, సత్యనారాయణ, ఖలీమ్, సుదర్శన్ గౌడ్, వర ప్రసాద్, మహేందర్, శ్రీనివాస్, మురహరి, రోగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం మృతులకు రాజన్న ఉద్యోగుల నివాళి

**ప్రజానావ, వేములవాడ:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయక జనాల కుటుంబాలకు సంఘీభావంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు గురువారం వేములవాడలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శించారు. ఈ ర్యాలీ ప్రధాన రహదారి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం మృతులకు నివాళులుర్పించి, వారి జ్ఞాపకార్థం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. రెగ్యులర్ ఉద్యోగుల్లో కూరగాయల శ్రీనివాస్, వరి నరసయ్య, ఓ. భాస్కర్, జీ. రమణమూర్తి, ఎన్. నరేందర్, శ్యామ్, రామ్‌కిషన్ రావు, మహిపాల్ రెడ్డి, లచ్చయ్య, సంజీవరావు ఉండగా, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో గణేశ్, శ్రీనివాస్, సంతోష్, శివ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**ప్రజానావ, వేములవాడ:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నంది కమాన్ వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, గుండెకర్ల లక్ష్మణ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, మండల ఉపాధ్యక్షుడు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు బిర్లా-A1 సిమెంట్ సంస్థ వారు అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో భాగమైన సందర్భంగా గురువారం రూ.2లక్షలు విలువగల సిమెంట్ బస్తాలను ఆ సంస్థకు చెందిన అధికారులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజినీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.
- ప్రజానావ, వేములవాడ

జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారికి వేములవాడ పట్టణ ఫోర్ వీలర్ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు.
- ప్రజానావ, వేములవాడ





# చిన్నస్వామిలో ఆర్‌సీబీ తొలి విజయం



## అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..

**ప్రజానావ, హైదరాబాద్:** ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధిలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించలేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం. గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.

## చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్



**న్యూఢిల్లీ:** టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్ను చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉంటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్థాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది. ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."

### ఉత్కంఠ పోరులో రాజస్థాన్‌కు మరో పరాభవం

### కోహ్లీ, పడిక్కల్ అర్ధ శతకాలు



**బెంగళూరు:** ఐపీఎల్-18లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఈ సీజన్‌లో ప్రత్యర్థులను వారి సొంతగడ్డపై మట్టికరిపిస్తున్న బెంగళూరు..చిన్నస్వామిలో హ్యాట్రిక్ ఓటముల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. గురువారం రాజస్థాన్ రాయల్స్‌తో హోరాహోరీగా జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో బెంగళూరు.. ప్రత్యర్థిని 11 పరుగుల తేడాతో ఓడించింది.

206 పరుగుల భారీ ఛేదనలో రాజస్థాన్.. 194/9 వద్దే ఆగిపోయింది. యశస్వి జైస్వాల్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), ధ్రువ్ జురెల్ (34 బంతుల్లో 47, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) పోరాడినా ఆఖర్లో తడబడ్డ రాజస్థాన్‌కు మరో అపజయం తప్పలేదు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), దేవ్‌దత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ శతకాలతో చెలరేగడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205/5 పరుగుల భారీ స్కోరు సాధించింది.

**దూకుడుగా మొదలై..**

భారీ ఛేదనను రాజస్థాన్ దూకుడుగానే ఆరంభించింది. భువీ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన యశస్వి.. వైభవ్ (16)తో కలిసి తొలి వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దయాల్ రెండో ఓవర్లో 4, 4, 6తో రెచ్చిపోయిన జైస్వాల్.. హాజిల్‌వుడ్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు దంచాడు. భువీ 5వ ఓవర్లో తొలి బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా భారీ సిక్సర్ బాదిన వైభవ్.. రెండో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. హాజిల్‌వుడ్ 6వ ఓవర్లో రెండు బౌండరీలతో పాటు ఓ సిక్సర్ కొట్టిన జైస్వాల్.. షార్ట్ లెంగ్త్ బంతిని ఆడబోయి మిడ్‌వికెట్‌లో షెపర్డ్‌కు దొరికిపోయాడు. క్రీజులోకి రావడంతోనే సిక్సర్‌తో బాదుడు మొదలెట్టిన నితీశ్ (28).. దయాల్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు రాబట్టాడు.

**ఆఖర్లో తడబడి..**

9 ఓవర్లకే వంద పరుగుల మార్కును దాటిన రాజస్థాన్.. స్పిన్నర్ల రాకతో తడబడింది. పది బంతుల్లోనే రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో జోరు మీద కపిపించిన సారథి రియాన్ పరాగ్ (22)ను కృనాల్ పదో ఓవర్లో ఫస్ట్‌బాల్‌కే బోల్తా కొట్టించాడు. సుయాశ్ వికెట్లేమీ తీయకపోయినా పరుగులను కట్టడి చేశాడు. కృనాల్.. 14వ ఓవర్లో నితీశ్‌నూ ఔట్ చేయడంతో రాజస్థాన్ కష్టాల్లో పడింది.

హెట్‌మెయర్ (11)ను హాజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా జురెల్ మాత్రం క్రీజులో నిలిచాడు. చివరి 3 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 40 పరుగులు అవసరమవగా.. భువీ 18వ ఓవర్లో జురెల్ 6, 4, 4 రాబట్టగా శుభమ్ (12) ఓ సిక్సర్ కొట్టడంతో రాజస్థాన్ గెలుపు రేసులోకి వచ్చింది. కానీ హాజిల్‌వుడ్.. 19వ ఓవర్లో ఒకే పరుగిచ్చి జురెల్, ఆర్చర్‌ను ఔట్ చేశాడు. దయాల్ ఆఖరి ఓవర్లో తొలి బంతికే శుభమ్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు విజయం ఖరారైంది.

**కోహ్లీ.. తగ్గేదేలే**

సొంతగడ్డపై ఆడిన గత మూడు మ్యాచ్‌లతో పోలిస్తే ఈ మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటింగ్ మెరుగైంది. దూకుడు మీదున్న ఓపెనింగ్ ద్వయం ఫిల్ సాల్ట్ (26), కోహ్లీ.. ఆరంభం నుంచే రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. తొలి వికెట్‌కు ఈ ఇద్దరూ 6.4 ఓవర్లలోనే 61 పరుగులు జోడించి బెంగళూరుకు శుభారంభం అందించారు. ఆర్చర్ మొదటి ఓవర్‌లో కోహ్లీ బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టి అతడే వేసిన మూడో ఓవర్లోనూ ఫైన్‌లెగ్, స్క్వేర్ లెగ్ దిశగా ఫోర్లు కొట్టాడు.

తుషార్ 5వ ఓవర్లో సాల్ట్ రెండు బౌండరీలు రాబట్టాడు. పవర్ ప్లే తర్వాత బంతినందుకున్న హసరంగ.. తన తొలి ఓవర్‌లోనే సాల్ట్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు తొలి వికెట్ కోల్పోయింది. సాల్ట్ నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన పడిక్కల్‌తో కలిసి కోహ్లీ బెంగళూరు ఇన్నింగ్స్‌ను నడిపించాడు. సందీప్ 12వ ఓవర్లో రెండు ఫోర్లతో కోహ్లీ ఈ సీజన్‌లో ఐదో అర్ధ శతకాన్ని నమోదు చేశాడు.

తుషార్ 15వ ఓవర్లో పడిక్కల్ రెండు భారీ సిక్సర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్లో కోహ్లీ కూడా ఓ సిక్సర్ బాదడంతో బెంగళూరు ఖాతాలో 22 పరుగులు చేరాయి. ఆర్చర్ 16వ ఓవర్లో కోహ్లీ.. నితీశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో 95 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సందీప్ ఒకటే ఓవర్లో పడిక్కల్, పటీదార్ (1)ను ఔట్ చేసినా ఆఖర్లో టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) మెరుపులతో బెంగళూరు స్కోరు 200 పరుగులు దాటింది.

**సంక్షిప్త స్కోర్లు**

బెంగళూరు: 20 ఓవర్లలో 205/5 (కోహ్లీ 70, పడిక్కల్ 50, సందీప్ 2/45, హసరంగ 1/30)బీ

రాజస్థాన్: 20 ఓవర్లలో 193/9 (జైస్వాల్ 49, జురెల్ 47, హాజిల్‌వుడ్ 4/33, కృనాల్ 2/31)

## పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు పూర్తిగా తెగినట్టేనా?

**ముంబై:** పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్థానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు బీసీసీఐ తరపున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చ్టేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందుననే ఇప్పటి వరకు పాకిస్థాన్‌తో ద్వైపాక్షక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వమెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు. రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్థాన్ ఈ సిరీస్ అడింది. పాకిస్థాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్థాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి. ఈ ప్రకటన పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధృవీకరించారు. ఇంకా ఏం రాశారంటే... "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా గురువారం ఉదయం ఏప్రిల్ 24న జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు." అని తెలిపారు.



## జట్టులోకి సంజూ శాంసన్ ?



**జైపూర్:** సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేడని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





# ఊహించని ట్విస్ట్‌కు జాన్వీ సిద్ధంగా!

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్..టాలీవుడ్ లో సత్తా చాటు తుంది. నటిగా తిరుగు లేకుండా దూసుకుపోతుంది. ఏకంగా స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ కంటే గొప్ప అవకాశాలు టాలీవుడ్ లో అందుకుంటుంది. ఇదంతా కేవలం శ్రీదేవి పై ఉన్న అభిమానంతో సాధ్యమవుతుంది? అన్నది అంతే వాస్తవం. జాన్వీ ట్యాలెంట్ చూసి వచ్చిన అవకాశాలు కావివి. టాలీవుడ్ తో శ్రీదేవికి ఉన్న అనుబంధం..ఆ ఇమేజ్ తోనే ఇక్కడ అవకాశాలు వస్తున్నాయి. లేదంటే అంత టప్ కాంపిటీషన్ లో ఎంతో మంది ట్యాలెంటెడ్ భామల్ని పక్కన బెట్టి జాన్వీకి ఎలా కట్టబెడతారు అవకా శాలు. ఇది అంతా అంగీకరించాల్సిన వాస్తవం. ఆ సంగతి పక్కన బెడితే జాన్వీ కపూర్ కోలీవుడ్ లాంచింగ్ పై కూడా ఆసక్తి నెలకొన్న సంగతి తెలిసిందే. అమ్మడు అరవ ప్రాంతానికి ఎప్పుడు వెళ్తుందంటూ సోషల్ మీడియాలో పెద్ద డిబేట్ సైతం నడిచింది. అక్కడా టాలీవుడ్ తరహాలో కోలీవుడ్ స్టార్లను టార్గెట్ చేస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ కోలీవుడ్ లో జాన్వీ ఎంట్రీ ఓ వెబ్ సిరీస్ తో షురూ చేస్తుంది. పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో ఓ వెబ్ సిరీస్ కు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని నెలలుగా రంజిత్ తో జాన్వీ టచ్ లో ఉన్నట్లు ..చర్చలు జరుపుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇది కంప్లీట్ గా జాన్వీని మెయిన్ లీడ్ లో పెట్టి చేస్తోన్న వెబ్ సిరీస్ . అణిచివేత, సామాజిక సమస్యలే ప్రధాన అంశంగా హైలైట్ చేస్తున్నారు. జులైలో షూటింగ్ మొదల వుతుంది. మొత్తానికి జాన్వీ తొలి వె బ్ సిరీస్ ఈ విధంగా షురూ అవుతుందని తాను కూడా ఊహించి ఉండదు. ఇంత వరకూ అమ్మడు బాలీవుడ్ లో కూడా వెబ్ సిరీస్ లు చేయలేదు. అక్కడ వచ్చిన అవకాశాలు సైతం కాదంది. కానీ కోలీవుడ్ లో వెండి తెరకంటే ముందు ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తుంది.



# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత

బాహుబలి' మూవీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ రేంజ్.. క్రేజ్ ఎలా పెరిగిపోయిందో చెప్పక్కర్లేదు. కానీ, ఆ తర్వాత వచ్చిన సినిమాలు నిరాశనే మిగిల్చాయి. ఇక 'సలార్' హిట్ తో ఖుషీలో ఉన్న ఆయన ఫ్యాన్స్.. 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం సాధించడంతో పండగ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 'రాజాసాబ్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ పార్ట్ - 2' ఇలా వరుస పెట్టి చూసుకుంటే అరడజను పైనే సినిమాలు లైన్ లో పెట్టాడు ప్రభాస్. అయితే ఇందులో విడుదలకు సిద్ధంగా ఉన్న మూవీ అంటే 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్నా ఈ మూవీని పూర్తి హార్రర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రేక్షకులో ఈ మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉ న్నాయి. ప్రభాస్ సరసన మాలవిక మోహన, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. గతంలో ఏప్రిల్ 10న ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. కానీ, ఈ సినిమా పనుల్లో ఆలస్యం అవుతుండటంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై దర్శకుడు మారుతి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఓ ఆటోరిక్షాపై రాజాసాబ్‌లోని ప్రభాస్ ఫోటో ఉండటాన్ని ఆయన తన సోషల్ మిడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోకు ఆయన 'అలర్ట్.. వేడి గాలులు మే లో మరింత పెరగనున్నాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో త్వరలోనే 'రాజా సాబ్' నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అయితే రానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# మలైకాను ఇలా చూస్తే మళ్లీ మళ్లీ కెవ్వు కేక

వేడెక్కించే ఫోజులతో వెబ్‌ను తగలబెట్టడం ఎలానో మలైకాకు తెలిసినంతగా ఎవరికీ తెలీదేమో! తాజాగా మరోసారి 51 ఏళ్ల మలైకా చెలరేగి ఫోజులిచ్చింది. తాజా ఫోటోషూట్‌లో రెడ్ హాలి లుక్ తో ఈ బ్యూటీ మైండ్ బ్లాక్ చేసింది. మలైకా ఎరుపు రంగు బాడీ కాన్ దుస్తుల్లో సెల్ఫీలు దిగుతూ బోల్డ్ పోజ్ లతో రెచ్చిపోయి అందాలను ప్రదర్శించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ గా మారింది. నెటిజనులు మలైకా లుక్స్ పై ప్రశంసలు కురిపించడంలో తలమునకలుగా ఉన్నారు. ఒక నెటిజన్ %-%వ్వావ్ బ్యూటీ%-% అంటూ పొగిడేయగా, మరొక అభిమాని గుడ్నెస్ గ్రేషియస్..ఎర్రటి దుస్తులు, ఎర్రటి పెదవులు, ఎర్రటి హాలి యాటిట్యూడ్!! అని వ్యాఖ్యానించారు. అయితే మలైకా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్స్ లో మిడ్ రిఫ్ ని ప్రదర్శించిన ఓ ఫోటోగ్రాఫ్ లో నడుముపై స్ట్రెచ్ మార్క్స్ కనిపిస్తున్నాయి. మలైకా లేట్ ఏజ్ లను తన అందాలను కాపాడుకునేందుకు నిరంతరం యోగా, మెడిటేషన్, జిమ్ తో తనవంతు ప్రయత్నాల్లో ఉంది. కానీ ఏజ్ ని మాత్రం దాచలేకపోతోంది. కొన్నేళ్ల క్రితం గబ్బర్ సింగ్ లో కెవ్వు కేక ఐటమ్ పాటలో నర్తించిన మలైకా వృద్ధాప్య ఛాయలపై చాలా విమర్శలొచ్చిన సంగతి తెలిసిందే. ఆ పాటలో మలైకా లుక్స్ కుర్రకారును అస్సలు ఆకట్టుకోలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ప్రస్తుతం రెమో డిసౌజాతో కలిసి %-%హిప్ హాప్ ఇండియా 2%-% అనే డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా వ్యవహరిస్తున్నారు. బుల్లితెరపై పలు డ్యాన్స్ షోలకు న్యాయనిర్ణేతగా ఉన్నారు. ఇటీవల అర్జున్ కపూర్ నుంచి విడిపోయాక సోలో లైఫ్ ని లీడ్ చేస్తూ కెరీర్ పైనే మలైకా ఫోకస్ చేస్తోంది.




Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**